# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

ఆదివారం 28 జూలై 2024 పేజీలు 8


ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ ఐఏఎస్.. సిడిఎంఏ కమిషనర్ వి.పి.గౌతమ్ ఐఏఎస్ లను..! మేడ్చల్ జిల్లా లోకల్‌బాడి నూతన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు.. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఐఏఎస్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ వి.పి గౌతమ్‌ను, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోకల్‌బాడి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.. తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీలో భాగంగా వి.పి గౌతమ్ ఐఏఎస్ "సిడిఎంఏ" కమిషనర్‌గా..మేడ్చల్ జిల్లా లోకల్‌బాడి అదనపు కలెక్టర్‌గా రాధికా గుప్తా ఐఏఎస్ విధుల్లో చేరిన విషయం పాఠకులకు విదితమే.. పెన్ పవర్ న్యూస్, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్, జూలై 27:



ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ ఐఏఎస్ ను కలిసిన జేసి రాధికా గుప్తా ఐఏఎస్..



సిడిఎంఏ కమిషనర్ వి.పి.గౌతమ్‌ను కలిసిన జేసి రాధికా గుప్తా ఐఏఎస్..

# డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో...
# సిపిఆర్‌పై అవగాహన దినోత్సవం

- ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా లోకల్‌బాడి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఐఏఎస్..
- అంతాయపల్లిలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో కార్యక్రమం నిర్వహణ..
- నేషనల్ కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) "పునర్జన్మ" విజయవంతంపై అవగాహన..

కార్యక్రమంలో మాట్లాడుతున్న లోకల్‌బాడి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఐఏఎస్..






సిపిఆర్ పద్ధతిని జేసి రాధికా గుప్తా ఐఏఎస్‌కు వివరిస్తున్న డాక్టర్లు..




-2లో


**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 27:** నేషనల్ కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) అవగాహన దినోత్సవం "పునర్జన్మ" కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించారు.. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రఘునాథ్ స్వామి అధ్యక్షతన, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధిక గుప్తా ఐఏఎస్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో వైద్య,

- దుండిగల్ మండలం మల్లంపేట్ సర్వే నెం.170 ప్రభుత్వ భూమిలో హెచ్ఎండిఏ పర్మిషన్‌లు..
- పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన కథనాలతో..! ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు..!
- నెలరోజుల వ్యవధిలో మూడు సార్లు ప్రభుత్వ బోర్డును తొలగించిన "హైటెక్ కబ్జాదారులు"..!
- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమో..! లేక ఒప్పందంలో భాగమో..! తెలియదు కానీ చర్యలు శూన్యం..
- కబ్జాదారులు ఎన్ఆర్ఐ అయితే..! ప్రభుత్వ బోర్డులు తొలగించినా కేసులు ఉండవా..?
- ప్రజల ఆస్తుల పరాధీనం అవుతున్నా.. పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం..
- అధికారుల సొంత ఆస్తులను కబ్జా చేసినా..! పోనీలే అని వదిలేస్తారా..?

-4లో

## అధికారులు.. అక్రమార్కులు..!
# దోబూచులాట..!

ప్రభుత్వ భూమిలో బోర్డును తొలగించినా..! చర్యలు తీసుకోలేని రెవెన్యూ యంత్రాంగం..



మల్లంపేట్ సర్వే నెం.170లో బోర్డు తొలగించిన ఆనవాళ్ళు..




పాత బోర్డును తొలగించడంతో.. శనివారం ఈ కొత్తబోర్డు ఏర్పాటు..

## కాలనీ అధ్యక్ష, కోశాధికారిపై..!
# బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు..!

బాచుల్లి కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ డబ్బులు దుర్వినియోగం చేశారని ఆరోపణలు..

- కాలనీ ప్రజల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.40 లక్షలకు సరైన లెక్కలు చెప్పక పోవడం..
- కాలనీ అసోసియేషన్‌కు చెందిన రూ.8 లక్షలు వారి సొంత జమచేసుకున్నట్లు ఆరోపించారు..
- గత 3 ఏళ్ళుగా కౌసల్యకాన్ని వెల్ఫేర్ అసోసియేషన్ లో అధ్యక్షుడు, కోశాధికారి బాధ్యతలు..

-3లో




బాచుపల్లి ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు అందజేస్తున్న కౌసల్య నగర్ కాలనీ ప్రజలు..

# డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో.. సిపిఆర్‌పై అవగాహన దినోత్సవం..



సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు..




- మొదటి పేజి తరువాయి

ఆరోగ్య శాఖలోని అన్ని జిల్లాల ప్రోగ్రాం అధికారులు సిబ్బంది మరియు జిల్లా అధికారులు తమ సిబ్బందితో పాటు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పనిచేసేవారు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ..! మాస్టర్ ట్రైనర్‌ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారు సిపిఆర్ టెక్నిక్‌లలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందారని నిర్ధారిస్తుంది.. సిబ్బందిని ఉద్దేశించి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా ఐఏఎస్ మాట్లాడుతూ..! అవగాహన ప్రచారం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, "నేషనల్ కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) దినోత్సవంపై అవగాహన ఏపిజే డాక్టర్ అబ్దుల్ కలాం జ్ఞాపకార్థం నిర్వహించబడిందని పేర్కొన్నారు.. 27 జూలై 2024న రాష్ట్రవ్యాప్తంగా ఈ ముఖ్యమైన దినంగా..! సిపిఆర్ ప్రాముఖ్యత మరియు సాంకేతికతలపై అవగాహన ప్రాముఖ్యతను కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది..

అవగాహన శిక్షణ సందర్భంగా, డాక్టర్ టి. రఘునాథ్ స్వామి తక్షణ ప్రజల జోక్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు, "ప్రజలను కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్)ని అందించి, 108 అంబులెన్స్‌లకు కాల్ చేస్తే పది కేసులలో ఐదుగురు ప్రాణాపాయంతో బయటపడవచ్చని సూచించారు.. జనాభాలో 98 శాతం మంది సిపిఆర్ యొక్క ప్రాథమిక జీవిత-పొదుపు పద్ధతులలో శిక్షణ పొందలేదని అంచనా వేశారు.. ఇది ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ సందర్భంలో ప్రాణాలను కాపాడటానికి అత్యంత కీలకమైన, ప్రాథమిక చికిత్స ప్రక్రియ 7 శాతం మంది ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సహాయం చేయగలరు.. ప్రాణాలను రక్షించే కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) గురించి ప్రతి వ్యక్తి అవగాహన పొందడం చాలా అవసరం."అని తెలిపారు..





సిపిఆర్ పద్ధతి ప్రక్రియ..

# బీఆర్ఎస్ ప్రభుత్వం పాతబస్తీ మెట్రోను నిర్లక్ష్యం చేసింది: అక్బరుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్ పెన్ పవర్:పాతబస్తీకి మెట్రో తీసుకొచ్చే విషయంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ. హైదరాబాద్ అంతా మెట్రో తిరుగుతోంది కానీ.. పాత బస్తీకి మాత్రం రాలేద న్నారు. గత ప్రభుత్వం హైటెక్ సిటీ, గచ్చిబౌలీని అభివృద్ధి చేసింది గానీ పాతబస్తీని మాత్రం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఎన్నిసార్లు కోరినా పాతబస్తీ అభివృద్ధికి నిధులు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ బోర్డు భూములు అక్రమణలకు గురవుతున్నాయన్నారు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ..గత ప్రభుత్వం తో దోస్తీ చేశాం.. ప్రస్తుత ప్రభుత్వం కూడా దోస్తీ చేస్తాం.. వక్ఫ్ బోర్డు భూములను కాపాడాలని అక్బరుద్దీన్ ఒవైసీ కోరారు.

గత ప్రభుత్వం పాతబస్తీ అభివృద్దిని ఏమాత్రం చేలేదు.. నిధులు కేటాయించలేదు .. మా ప్రభుత్వం పాతబస్తీ అభివృద్ధికి నిధులు కేటాయించి అన్ని విధాలా

అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీలో మెట్రో ఏర్పాటుకు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా.. మా ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో పాతబస్తీలో మెట్రో తీసుకొస్తామని హామీ ఇచ్చారు.



# కాలనీ అధ్యక్ష, కోశాధికారిపై..! బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు..!

## బాచుల్లి కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ డబ్బులు దుర్వినియోగం చేశారని ఆరోపణలు..

- కాలనీ ప్రజల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.40 లక్షలకు సరైన లెక్కలు చెప్పక పోవడం..
- కాలనీ అసోసియేషన్‌కు చెందిన రూ.8 లక్షలు వారి సొంత జమచేసుకున్నట్లు ఆరోపించారు..
- గత 3 ఏళ్ళుగా కౌసల్యకాన్ని వెల్ఫేర్ అసోసియేషన్ లో అధ్యక్షుడు, కోశాధికారి బాధ్యతలు..






బాచుపల్లి ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు అందజేస్తున్న కౌసల్య నగర్ కాలనీ ప్రజలు..

### వసూల్ చేసిన రూ.40 లక్షల్లో..! రూ.8 లక్షలు గోల్‌మాల్..?

కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివప్రసాద్, కోశాధికారి రంజిత్ రూ.8 లక్షలు కాలనీ డబ్బులు దుర్వినియోగం చేశారని వారిపై కేసు నమోదు చేయాలని కాలనీ ప్రజలు బాచుపల్లి పోలీసులను ఆశ్రయించారు.. ఈ సందర్భంగా రమణి, కృష్ణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కౌసల్యకాలని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు కోశాధికారి పదవుల్లో ఉన్న శివప్రసాద్ మరియు రంజిత్ ఇద్దరూ..! కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి..! ప్రజా శ్రేయస్సు అనుకూలమైన పనులు చేయాల్సి ఉంటుంది కానీ..! సదరు అధ్యక్ష, కోశాధికారి ఇద్దరూ..! కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.. కాలనీ ప్రజల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.40 లక్షలకు సరైన లెక్కలు చెప్పకపోవడమే గాక..! కాలనీకి సంబంధించిన రూ.8 లక్షలు వారి సొంత అకౌంట్లో వేసుకోవడం, ఎనిమిది లక్షలకి ఇప్పటివరకు లెక్కలు కానీ, వివరాలు కానీ చూపించకుండా కాలనీ ప్రజల్ని మభ్యపెట్టి ప్రజల పైసలు కాజేశారని ఆరోపించారు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూలై 27:**బాచుపల్లి కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివప్రసాద్ మరియు కోశాధికారి రంజిత్‌పై బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.. కాలనీ అసోసియేషన్‌కు సంబంధించిన డబ్బులు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ..! బాచుపల్లి పోలీసులకి ఫిర్యాదు చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. ఫిర్యాదు చేసిన కాలనీ ప్రజలు 1. మల్యాల రమణి, 2. కొల్లి సత్యనారాయణ, 3. గంగారెడ్డి, 4 జి. బాలగంగాధర్, 5.గొల్ల. కృష్ణ, 6.సంతోష్ రెడ్డి,7. వేణుగోపాల్ రెడ్డి,8. ప్రవీణ్ కుమార్, 9.లింగారెడ్డి లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.. కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివప్రసాద్, కోశాధికారి రంజిత్ అసోసియేషన్ డబ్బులకు తప్పుడు లెక్కులు చెబుతున్నారని..! తక్షణమే బాధ్యులపై కేసు నమోదు చేయాల్సిందిగా..! కౌసల్య కాలనీ ప్రజలు బాచుపల్లి ఇన్‌స్పెక్టర్‌కు శనివారం ఫిర్యాదు చేశారు..

## ప్రశ్నించిన కాలనీ ప్రజలను బెదిరింపులు..!

కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంబంధించిన ఎన్నికల నియమ నిబంధనలు..! ఆదాయం మరియు ఖర్చులకు సంబంధించిన విషయాలపై..! కాలనీకి సంబంధించిన వాట్సాప్ గ్రూపుల్లో కానీ, బహిరంగంగా కానీ ప్రశ్నిస్తే..! తనను తమ మాకాలనీ సంబంధించిన ప్రజల్ని బెదిరించడమే గాక..! కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంబంధించిన వాట్సాప్ గ్రూప్ నుండి కూడా తొలగించి బెదిరింపులకు పాల్పడి నియంతృత్వంగా వ్యవహరించారని ఆరోపించారు.. బెదిరిస్తూ వాట్సాప్ గ్రూపులో అవమానకర వ్యాఖ్యలతో మెస్సేజ్ చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు.. కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉంటూ..! కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పూర్తిస్థాయిలో ఆడిటర్‌తో ఖర్చులు మరియు ఆదాయాలకు సంబంధించిన విషయాలపై ఆడిటింగ్ చేసి రిపోర్ట్ డిస్టిక్ రిజిస్టర్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌కు సమర్పించాల్సి ఉంటుందని..!అలా చేయకపోవడమే గాక..! కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ డబ్బులు దుర్వినియోగం చేయడంపై కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఎవరైనా నిలదీస్తే భౌతికంగానూ, వాట్సాప్ గ్రూపులో బెదిరించడం, అసోసియేషన్ గ్రూప్ నుండి తొలగిస్తూ బెదిరించేవారని..! రూ.8 లక్షలు డబ్బులు దుర్వినియోగంపై తగిన చర్యలు తీసుకుని కాలనీ అసోసియేషన్ ప్రజలకి న్యాయం చేయగలరని పోలీసును కోరారు.. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గంగారెడ్డి, బాలగంగాధర, సంతోష్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,ప్రవీణ్ కుమార్, లింగ రెడ్డి పాల్గొన్నారు..

# హరీశ్ రావు వద్ద సబ్జెక్ట్ లేదన్న కోమటిరెడ్డి.. ఆయనది హాఫ్ నాలెడ్జ్ అన్న హరీశ్ రావు!

- బీఆర్ఎస్ అంటేనే అబద్దాలకు పుట్టినిల్లు అన్న మంత్రి కోమటిరెడ్డి
- హరీశ్ రావు ఓ డమ్మీ నాయకుడన్న మంత్రి
- మీకు ఇబ్బందిగా అనిపిస్తే రికార్డ్స్ నుంచి తొలగించుకోండన్న హరీశ్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మధ్య మాటలయుద్ధం సాగింది. బడ్జెట్‌పై ప్రసంగం సమయంలో హాఫ్ నాలెడ్జ్ అంటూ పరస్పరం విమర్శలు గుప్పించుకున్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... హరీశ్ రావు గ్యారెంటీల గురించి మాట్లాడుతున్నారని, కానీ బీఆర్ఎస్ అంటేనే అబద్ధాలకు పుట్టిల్లు అన్నారు. బడ్జెట్‌ను చీల్చి చెండాడుతామన్న కేసీఆర్ సభకే రాలేదన్నారు.

సభలో సమాధానం చెప్పలేక కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని విమర్శించారు. ఆయన స్థానంలో హరీశ్ రావును పంపించారన్నారు. హరీశ్ రావు ఓ డమ్మీ నాయకుడు అన్నారు. ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వెల్లించినట్లుగా ఉందన్నారు. 24 గంటలు కరెంట్ ఇచ్చామని హరీశ్ రావు చెప్పారని, కానీ అందులో నిజం లేదన్నారు. హరీశ్ రావు వద్ద సబ్జెక్ట్ లేదని ఎద్దేవా చేశారు.కోమటిరెడ్డి వ్యాఖ్యలపై హరీశ రావు తీవ్రంగా స్పందించారు. కోమటిరెడ్డికి హాఫ్ నాలెడ్జ్ అన్నారు.

ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్య మీకు ఇబ్బందిగా అనిపిస్తే మీరు రికార్డ్స్ నుంచి తొలగించుకోండని హరీశ్ రావు సభాపతికి సూచించారు. రేవంత్ రెడ్డి డబ్బులిచ్చి టీపీసీసీ తెచ్చుకున్నారని కోమటిరెడ్డి గతంలో అనలేదా? అని ప్రశ్నించారు. బస్సులు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, బస్సులను పెంచాలని సూచించారు.

# అధికారులు.. అక్రమార్కులు..!

# దోబూచులాట..!

మాధవ్ పత్తి.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 27:

రెవెన్యూ అధికారుల విధుల్లో పారదర్శకత కనుమరుగు అవుతుంది.. ఒక్క మాటలో చెప్పాలంటే..! అధికారుల అలసత్వం తోనే, సర్కారు భూములు భూ కబ్జాదారులకు సొంతం అవుతున్నాయి.. కబ్జాదారులను హెచ్చరిస్తూ, ఏర్పాటు చేసిన ప్రభుత్వ బోర్డులు మూడు సార్లు తొలగించినా..! ఓపికతో కొత్త బోర్డులు పెడుతున్నారే కానీ..! కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందా అనే అనుమానాలను రేకెత్తిస్తుంది.. అదేంటో చెప్పుకోవడానికో సాకు దొరికింది అంటే నోటీసులు జారీచేసిన అక్రమ షెడ్లకు( బహుదూర్‌పల్లి సర్వే.నెం.227) కూడా రెవెన్యూ అధికారులు సహకరించడం పరిపాటిగా మారింది.. ఇప్పుడు మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ యాజమాన్యం ఏకంగా ప్రభుత్వ భూమిలో హెచ్‌ఎండిఏ అనుమతులు పొందటం గమనార్హం.. ప్రభుత్వ హెచ్చరిక బోర్డును పలుమార్లు తొలగించినప్పటికీ అధికారుల్లో చలనం లేదు..



మల్లంపేట్ సర్వే నెం.170లో బోర్డు తొలగించిన ఆనవాళ్ళు..

## ప్రభుత్వ భూమిలో బోర్డును తొలగించినా..! చర్యలు తీసుకోలేని రెవెన్యూ యంత్రాంగం..




పాత బోర్డును తొలగించడంతో.. శనివారం ఈ కొత్తబోర్డు ఏర్పాటు..

దుండిగల్ గండిమైసమ్మ మండలం మల్లంపేట్‌లో బడా నిర్మాణ సంస్థలకు..! ముడుపులు చెల్లించుకునే సత్తా ఉన్న కబ్జాదారులైతే..! అధికారులు సహకరించడానికే మొగ్గుచూపుతున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. ఎన్ఆర్ఐ విజయలక్ష్మీ కబ్జాలపై 2021లో కలెక్టర్ ఎస్.హరీష్ ఆదేశాలతో విచారణ చేపట్టిన అనంతరం.. 260 అక్రమ విల్లాలను గుర్తించి చర్యలకు ఆదేశించినా..! నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులకే ప్రాధాన్యత ఇస్తున్న..!ఈ ప్రభుత్వ అధికారులు విధుల్లో ఉన్నంతవరకు..! ప్రజల ఆస్తులకు రక్షణ లేనట్టేనని స్పష్టమవుతుంది.. మల్లంపేట్ "లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్" యాజమాన్యం "ఎక్స్ సర్వీస్‌మెన్‌ల నుండి కొనుగోలు చేసింది ఎంత..? కబ్జాచేసింది ఎంత..? ప్రైవేటు సర్వేలో 7.20 ఎకరాలు కబ్జా జరిగిందని చెప్పినా..! తహశీల్దార్ పట్టించుకోక పోవడానికి కారణం..? గత ప్రభుత్వంలో ఓ ప్రజాప్రతినిధికి మేడ్చల్ జిల్లా అధికారులు చెప్పినట్లు వినాలని ఆదేశాలు ఉన్నట్టు..! ఈ ప్రభుత్వంలోనూ ఎవరైనా ప్రజాప్రతినిధులకు, నాయకులకు అప్పగించారా..? సదరు నేతల ఒత్తిడితోనే ఎన్ఆర్ఐ విజయలక్ష్మి కబ్జాలపై చర్యలు తీసుకోలేక పోతున్నారా..? ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు పనిచేసేది..! అక్రమార్కులకు సహకరించడం కోసమేనా..? కంచే చేను మేస్తే కాపాడేది ఎవరు..? 2021 నుండి ఏం చర్యలు తీసుకున్నారు.. అధికారుల వద్ద సమాధానం ఉందా..?



జూలై 12న ఒకసారి తొలగించిన బోర్డు స్థానంలో మరోక కొత్త హెచ్చరిక బోర్డు..

సర్వే నెంబర్ 170 ప్రభుత్వ భూమిలోని హెచ్చరిక బోర్డు శనివారం మరోసారి తొలగించగా..! అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి మరో కొత్త బోర్డును ఏర్పాటు చేశారు.. కానీ కబ్జాదారులపై కఠినమైన సెక్షన్‌లతో కేసులు నమోదు చేస్తే..! అక్రమార్కులు ఇలాంటి బోర్డు తొలగింపులు మళ్ళీ ఉండవని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు చొరవతో..! మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ కబ్జాలపై, 2021 నివేదిక ఆధారంగా మళ్ళీ విచారణ జరిపించి ప్రభుత్వ భూములు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు..

- దుండిగల్ మండలం మల్లంపేట్ సర్వే నెం.170 ప్రభుత్వ భూమిలో హెచ్‌ఎండిఏ పర్మిషన్‌లు..
- పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన కథనాలతో..! ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు..!
- నెలరోజుల వ్యవధిలో మూడు సార్లు ప్రభుత్వ బోర్డును తొలగించిన "హైటెక్ కబ్జాదారులు"..!
- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమో..! లేక ఒప్పందంలో భాగమో..! తెలియదు కానీ చర్యలు శూన్యం..
- కబ్జాదారులు ఎన్ఆర్ఐ అయితే..! ప్రభుత్వ బోర్డులు తొలగించినా కేసులు ఉండవా..?
- ప్రజల ఆస్తుల పరాధీనం అవుతున్నా.. పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం..
- అధికారుల సొంత ఆస్తులను కబ్జా చేసినా..! పోనీలే అని వదిలేస్తారా..?



## అధికారులు..! అక్రమార్కులు..! దోబూచులాట..!

దుండిగల్ గండిమైసమ్మ మండలం రెవెన్యూ అధికారుల విధులు హాస్యాస్పదంగా ఉన్నాయి.. మరోవైపు "అధికారులు-అక్రమార్కులు" దోబూచులాట ఆడుతున్నారని విమర్శలు వస్తున్నాయి..మల్లంపేట్ సర్వే నెం.170 ప్రభుత్వ భూమిలో హెచ్‌ఎండిఏ అనుమతులు తీసుకుని దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే..! పత్రికల్లో వార్తలు వస్తే కానీ..! హెచ్‌ఎండిఏ కమిషనర్‌కు లేఖ రాయలేని దుస్థితిలో, రెవెన్యూ ఉండటం బాధాకరం.. లక్షల్లో వేతనాలు పుచ్చుకునే అధికారులు, ప్రభుత్వ భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది.. కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన నెలరోజుల వ్యవధిలో మూడు సార్లు బోర్డును తొలగించినా..! కొత్త బోర్డును ఏర్పాటు చేస్తున్నారే కానీ.. కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడం..! అధికారుల సహకారానికి ఇదో నిదర్శనం..! సుమారు రూ.4 వందల కోట్ల కుంభకోణంపై కలెక్టర్ హరీష్ చర్యలకు ఆదేశించినా.. కబ్జాదారులకే ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం..



జూలై 11న తహశీల్దార్ మతీన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు..




శనివారం కొత్త బోర్డు ఏర్పాటు చేసిన వీఆర్ఏ శివకుమార్..

# పెద్దవాగుకు గండి... పరిశీలనకు వెళ్తూ తెలంగాణలో ఆగిన ఏపీ మంత్రులు

### వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు చెందిన పలు గ్రామాల్లో నష్టం

### జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టుకు గండిపడిందని ఆగ్రహం

### వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలించిన మంత్రులు

హైదరాబాద్ పెన్ పవర్:పెద్దవాగు ప్రాజెక్టుపై ఐదేళ్ల పాటు జగన్ ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం వల్లే ఈ ప్రాజెక్టుకు గండిపడిందని ఆంధ్రప్రదేశ్ మంత్రులు విమర్శించారు. పెద్దవాగు ప్రాజెక్టుకు గండిపడటంతో ఏపీలోని వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు చెందిన పలు గ్రామాల్లో నష్టం జరిగింది. ఈ మండలాల పర్యటనకు ఏపీ మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, పార్థసారథి... వెళుతూ అశ్వారావుపేటలో ఆగారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2022లోనే రెండు రాష్ట్రాల నీటిపారుదల అధికారులు నిధుల కోసం చేసిన విజ్ఞప్తిని పట్టించుకోలేదన్నారు. అందుకే రైతులు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ ఏడాది నుంచే రైతులకు తెలంగాణ ప్రభుత్వం నీరు అందించే ఏర్పాట్లను చేపట్టిందని, ఇందుకోసం రూ.3.5 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు.

**వరద ప్రభావ ప్రాంతాల్లో పరిశీలన**

పోలవరం విలీన మండలాల్లోని వరద ప్రాంతాల్లో మంత్రులు పర్యటించారు. కుక్కునూరు మండలం దాచారం పునరావాస కేంద్రానికి మంత్రులు వెళ్లి అక్కడి నిర్వాసితులతో మాట్లాడారు. వారిని అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి అందిన సాయం గురించి కూడా అడిగారు. ఆర్ అండ్ బీ నిధులు జమ కాలేదని వారు మంత్రులకు తెలిపారు. పునరావాస కాలనీల్లో రోడ్లు, మరుగుదొడ్ల సమస్యను వివరించారు. త్వరగా బయోటాయిలెట్లు ఏర్పాటు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో అశ్వారావుపేట మండలంలో ఉన్న పెద్దవాగు ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. సామర్థ్యానికి మించి నీరు రావడంతో ప్రాజెక్టు కట్టకు భారీ గండి పడింది. గురువారం రాత్రంతా నీరు దిగువకు వెళ్లడంతో ప్రాజెక్టు ఖాళీ అయింది.


# దక్షిణ కొరియాకు క్షమాపణలు తెలిపిన పారిస్ ఒలింపిక్స్ నిర్వాహకులు... ఎందుకంటే!

**నిన్న పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలు**

**వినూత్న రీతిలో నదిపై ప్రారంభోత్సవం**

**బోట్లలో వచ్చిన వివిధ దేశాల క్రీడా బృందాలు**

**దక్షిణ కొరియా బృందం వస్తుంటే ఉత్తర కొరియా పేరు ప్రకటించిన నిర్వాహకులు**



హైదరాబాద్ పెన్ పవర్:పారిస్ ఒలింపిక్స్ నిర్వాహకులు దక్షిణ కొరియా దేశానికి క్షమాపణలు తెలిపారు. అసలేం జరిగిందంటే... పారిస్ ఒలింపిక్ క్రీడల ప్రారంభ వేడుకలను వినూత్న రీతిలో సెన్ నదిపై నిర్వహించారు. ఒక్కో దేశ అథ్లెట్ల బృందం ఒక్కో బోటులో వస్తుంటే... ఆ దేశం పేరును పరిచయం చేస్తూ నిర్వాహకులు అనౌన్స్ మెంట్ చేశారు.

అయితే, దక్షిణ కొరియా అథ్లెట్లతో కూడిన బోటు వస్తుండగా... పారిస్ ఒలింపిక్ నిర్వాహకులు డెమొక్రాటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా (డీపీఆర్కే) అని ప్రకటించారు. వాస్తవానికి డీపీఆర్కే అని ఉత్తర కొరియాను పిలుస్తారు. దక్షిణ కొరియాను రిపబ్లిక్ ఆఫ్ కొరియా అని పిలుస్తారు.

పేరు తారుమారు చేసినట్టు గుర్తించిన పారిస్ ఒలింపిక్ నిర్వాహకులు... విచారం వ్యక్తం చేశారు. దక్షిణ కొరియాకు క్షమాపణలు తెలియజేశారు. ఒలింపిక్స్ ఓపెనింగ్ సెర్మనీలో చోటు చేసుకున్న పొరపాటు పట్ల చింతిస్తున్నాం... దక్షిణ కొరియాను క్షమాపణలు కోరుతున్నాం అని ఓ ప్రకటన విడుదల చేశారు.

ఆ మేరకు దక్షిణ కొరియా భాషలో ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ట్వీట్ చేసింది.

## శిక్షించి గుండుసున్నా ఇచ్చినా బీఆర్ఎస్ నేతలు మారుతలేరు : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్:అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చలో మాటల యుద్ధం నడుస్తోంది. గత BRS సర్కార్ పై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పదేళ్లలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు సీఎం. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని చెప్పారు సీఎం. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.

## తింటే రోగమే : ఆ ఛాట్ భాండర్ ఎలుకల కొంపగా మారింది..!




హైదరాబాద్ పెన్ పవర్:ఇటీవల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల తనిఖీల్లో వెలుగులోకొస్తున్న సంఘటనలు చూస్తోంటే బయట ఫుడ్ అన్న ఆలోచన వస్తేనే ఒంట్లో వణుకు పుడుతోంది. పేరు మోసిన పెద్ద పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు సైతం కనీస శుభ్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో ఎక్కడికక్కడ హోటళ్లు, రెస్టారెంట్లను సీజ్ చేస్తున్నారు అధికారులు. తాజాగా ఓ ఛాట్ భండార్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు జరిపిన తనిఖీల్లో భయంకర దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. బేగం బజార్లో తనిఖీలు నిర్వహించగా ఓ ఛాట్ భండార్ ఎలుకల కంపగా మారిన సంఘటన వెలుగులోకి వచ్చింది.

బేగం బజార్లోని శ్యామ్ సింగ్ అనే ఛాట్ భాండార్లో జరిపిన ఎలుకల గుంపు దర్శనమిచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇంకా పానీపూరి కోసం వాడే మసాలా వాటర్లో సింథటిక్ కలర్స్ వాడుతున్నట్లు గుర్తించారు అధికారులు. నూడిల్స్, పెరుగు వంటి ఆహార పదార్థాలపై ఎటువంటి మూతలు లేకుండా అలాగే ఉంచినట్లు తెలిపారు అధికారులు. సదరు ఛాట్ భండార్లోని సిబ్బంది హెయిర్ నెట్స్, చేతికి గ్లోవ్స్, ఆప్రాన్స్ ధరించటం వంటి కనీస శుభ్రతా ప్రమాణాలు కూడా పాటించటంలేదని తెలిపారు అధికారులు.

# దుర్గం చెరువులో దూకి హైదరాబాదీ టెకీ ఆత్మహత్య!

**ముషీరాబాద్‌కు చెందిన బాలాజీ అనే యువకుడి బలవన్మరణం**

**పెళ్లి విషయంలో ఒత్తిడికిలోనై ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసుల అంచనా**

**పెళ్లి చేసుకోవాలంటూ ప్రేయసి నుంచి ఒత్తిడి**

**తన ఇంట్లోవారికి చెప్పలేక యువకుడి సతమతం, చివరకు బలవన్మరణం**

**హైదరాబాద్ పెన్ పవర్:**పెళ్లి విషయంలో గర్ల్‌ఫ్రెండ్, కుటుంబసభ్యుల నుంచి ఒత్తిడి ఎక్కువవడంతో తట్టుకోలేకపోయిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుర్గం చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ముషీరాబాద్‌కు చెందిన బాలాజీ (25) మాదాపూర్ నాలెడ్జ్ సిటీలోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 24న ఆఫీసుకు వెళ్లిన బాలాజీ రాత్రి పొద్దుపోయినా ఇంటికి తిరిగిరాలేదు. దీంతో, ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు అతడికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని వచ్చింది. అతడి స్నేహితులను కనుక్కున్నా బాలాజీ జాడ తెలియరాలేదు. దీంతో, వారు మరుసటి రోజు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాలాజీ పనిచేస్తున్న కంపెనీలో విచారించగా అతడు ఆ రోజు పని ముగించుకుని రాత్రి 8.30 గంటలకు బయటకు వెళ్లినట్టు తెలిసింది. దీంతో, సమీపంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన పోలీసులు అతడు కేబుల్ బ్రిడ్జి నుంచి దుర్గం చెరువులోకి దూకినట్టు గుర్తించారు. గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం సాయంత్రం చెరువులో అతడి మృతదేహం లభించింది. ఐడీ కార్డుతో మృతుడిని బాలాజీగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

కాగా, బాలాజీ కొంతకాలంగా ఓ యువతిని ప్రేమిస్తున్నట్టు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. యువతి పెళ్లికోసం ఒత్తిడి చేయగా ఈ విషయాన్ని బాలాజీ తన ఇంట్లోవారికి చెప్పలేక ఒత్తిడికి లోనై ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.



# పిల్లలతో కలిసి కారులో ప్రయాణమా?
# ఈ తప్పు అస్సలు చేయొద్దు!

**నాలుగేళ్ల కూతురిని ఒళ్లో కూర్చోపెట్టుకుని కారు నడిపిన తండ్రి**

**ఈ చర్యతో ప్రాణాపాయం తప్పదంటూ వీడియోను షేర్ చేసిన నెటిజన్**

**ఇలాంటి సందర్భంలో యాక్సిడెంట్ జరిగితే తండ్రీకూతురూ ఇద్దరూ మరణిస్తారని హెచ్చరిక**

**తల్లిదండ్రులెవరూ ఈ పొరపాటు చేయకూడదని హెచ్చరిక**

**హైదరాబాద్ పెన్ పవర్:**పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన తల్లిదండ్రులు తెలియక చేసే ఓ ఘోర తప్పిదానికి సంబంధించిన వీడియోను డా. అశ్విన్ రజనీశ్ అనే డాక్టర్ నెట్టింట పంచుకున్నారు. ఇలాంటి తప్పు ఎవరూ చేయకూడదనే ఉద్దేశంతోనే తానీ వీడియోను షేర్ చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. వీడియోలోని వ్యక్తి తన ఒళ్లో నాలుగేళ్ల కూతురిని కూర్చోపెట్టుకుని కారు తోలడం చూసిన నెటిజన్లు అతడిపై మండిపడుతున్నారు. దీంతో, వీడియో విపరీతంగా వైరల్ అవుతోంది.

ఈ దృశ్యం చూడటానికి మురిపెంగా ఉన్నప్పటికీ పెను ప్రమాదం పొంచి ఉందని సదరు డాక్టర్ హెచ్చరించారు. "ఇలాంటి పరిస్థితుల్లో కారు ముందుభాగాన్ని మరో వాహనం ఢీకొంటే తీవ్ర ప్రమాదం జరుగుతుంది. ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకోవడంతో పాటు చిన్నారి తల గంటకు 320 కిలోమీటర్ల వేగంతో తండ్రి ఛాతిభాగాన్ని ఢీకొనచ్చు. చివరకు ఇద్దరూ మరణిస్తారు. భారతీయ తల్లిదండ్రులకు ఈ విషయంలో అవగాహన ఉండాలి" అని ఆయన పోస్టు పెట్టారు. ఆ తండ్రికి తన కూతురిపై చాలా ఆపేక్ష ఉందనడంలో తనకు ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఇలాంటి పొరపాటున అతడు మరెన్నడూ చేయడని తాను నమ్ముతున్నట్టు తెలిపారు. ఈ పనులతో కలిగే అనర్థాల గురించి తల్లిదండ్రులందరూ తెలుసుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఘటనపై నెటిజన్లు కూడా పెద్ద ఎత్తున స్పందించారు. ట్రాఫిక్ నిబంధనల విషయంలో భారతీయులకు అవగాహన తక్కువేనని పలువురు అన్నారు. లైసెన్స్ ఇచ్చేటప్పుడే యాక్సిడెంట్ ఘటనలు, ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకోవడాలకు సంబంధించిన వీడియోలను వాహనదారులకు చూపిస్తే ఇలాంటి ప్రమాదాలు తప్పుతాయని కొందరు అభిప్రాయపడ్డారు. యాక్సిడెంట్ దాకా అవసరం లేదని, అకస్మాత్తుగా బ్రేక్ వేసినా చిన్నారికి బాగా దెబ్బలు తగులుతాయని వీడియోను చూసి మరికొందరు అభిప్రాయపడ్డారు. ఇలాంటి తప్పు ఏ తల్లిదండ్రులూ చేయకూడదని అన్నారు.



## పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకానికి చిగురించిన ఆశలు

**10 మీటర్ల ఉమెన్స్ ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో ఫైనల్ చేరిన మను భాకర్**

**580 స్కోరులో మూడో స్థానంలో నిలిచిన భారత షూటర్**

**రేపే ఫైనల్ రౌండ్... చరిత్ర సృష్టించాలని భావిస్తున్న మను భాకర్**

**హైదరాబాద్ పెన్ పవర్:**అంగరంగ వైభవంగా ప్రారంభమైన పారిస్ ఒలింపిక్స్-2024లో భారత అథ్లెట్లు పతకాల వేట మొదలుపెట్టారు. తొలి రోజు పతకాలకు గ్యారంటీ లేకపోయినప్పటికీ పలువురు అథ్లెట్లు సత్తాచాటారు. ముఖ్యంగా 10 మీటర్ల ఉమెన్స్ ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్ రౌండ్ లో అదరగొట్టిన మను భాకర్ ఫైనల్‌లో అడుగుపెట్టింది. శనివారం జరిగిన వేర్వేరు ఈవెంట్లలో భారత్‌కే ఇతర షూటర్లు నిరాశ పరిచినప్పటికీ మను భాకర్ మెరిసింది. సత్తా చాటి ఫైనల్ చేరింది. హంగేరి క్రీడాకారిణి వెరోనికా మేజర్ 582 స్కోర్‌తో అగ్రస్థానంలో నిలవగా.. 580 స్కోరుతో మను భాకర్ మూడవ స్థానంలో నిలిచింది. భారత్‌కు చెందిన ఇతర షూటర్లలో రిథమ్ సాంగ్వాన్ 573 స్కోర్‌తో 15వ స్థానంలో నిలిచింది. కాగా ఫైనల్ రౌండ్ రేపు (ఆదివారం) జరగనుంది. 10 మీటర్ల ఉమెన్స్ ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ ఫైనల్ చేరడంతో పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం ఆశ చిగురించినట్టయింది. ఒలింపిక్ పతకాన్ని సాధించాలని భాకర్ గట్టి పట్టుదలతో ఉంది. మరి ఫలితం ఎలా ఉండబోతోందనేది రేపు తేలనుంది.



# అక్కడ అన్నీ సమాధులే.. ఏ కాలం నాటివంటే...





**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకే ప్రాంతంలో నాలుగు వేల సమాధులు ఉన్నాయి. పైగా రాతి సమాధులు. వాటి వయసు రెండు వేల సంవత్సరాలు పైగానే ఉంటుంది. ఇంతకీ ఇవి ఎక్కడున్నాయి అనేగా? మన దగ్గరే ఉన్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో. వాటిని బ్రిటీష్ కాలంలోనే గుర్తించినా... పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు.మళ్లీ ఇప్పుడు ఏడాదిగా పరిశోధనలు చేస్తున్నారు ఆర్కియాలజిస్టు....

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఆదిమతెగల ఆనవాళ్లు, చెక్కుచెదరని రాతి సమాధులపై ఆర్కియాజిస్టులు పరిశోధనలు చేస్తున్నారు.. ఈ ప్రాంతాన్ని పాలించిన రాజులెవరు? ఇప్పటికీ చెక్కు చెదరని ఆ రాతి సమాధులు ఏ కాలం నాటివి? అనే అంశాలపై పరిశోధనలు చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన ప్రాంతమైన పినపాక మండలంలోని పాండురంగాపురం గ్రామంలో ఎన్నో. రాక్షసగూళ్లు ఉన్నాయి. గుప్త నిధులు ఉన్నాయని. వాటిలో కొన్నింటిని తవ్విధ్వంసం చేశారు.

**బ్రిటిష్ కాలంలోనే..**

ఈ సమాధులను 1881లోనే బ్రిటీషు ప్రభుత్వం గుర్తించింది. కానీ పెద్దగా పరిశోధనలు చేయించలేదు. 1940లో నిజాం రాజ్యంలో ఆర్కియాలజీ డిపార్ట్? మెంట్ ఉద్యోగి ఖ్వాజా మహ్మద్ అహ్మద్ వీటిపై పుస్తకాలు కూడా ప్రచురించారు. తర్వాత కాలంలో ఎవరూ పట్టించుకోలేదు. మళ్లీ ఈ మధ్యే అనగా 2019 లో పరిశోధనలు చేశారు.


**ఒకే దగ్గర 4వేల సమాధులు**

హైదరాబాద్? సర్కిల్ లోని ఆర్కియాలజీ సూపరింటెండెంట్ డాక్టర్ మిలాన్ కుమార్ తోపాటు ఆరుగురు సభ్యుల బృందం పాండురంగాపురం రాక్షసగూళ్లపై 2019 లో పరిశోధనలు చేసింది. వాళ్లు ఇక్కడ నాలుగు వేల రాతి సమాధులు ఉన్నట్లు గుర్తించారు. ఇంత పెద్ద మొత్తంలో రాతి సమాధులను ప్రపంచంలో అప్పటి వరకు ఎక్కడా గుర్తించలేదు. ఇక భారతదేశంలో కూడా ఇవి అరుదైన చారిత్రాత్మక ఆధారాలు అని ఆర్కియాలజిస్టులు అంటున్నారు. ఇండియన్ ఆర్కియాలజీ డిపార్ట్? మెంట్? తెలంగాణలో ఎనిమిది చరిత్రాత్మక ప్రదేశాలను గుర్తించింది. అందులో పాండురంగాపురం రాక్షసగూళ్లకు కూడా స్థానం దక్కింది.

**శిక్షణా కేంద్రంగా**

ఆర్కియాలజీ స్టూడెంట్స్ ను ఇక్కడికి తీసుకొచ్చి శిక్షణ ఇస్తున్నారు. రాతి సమాధులను తవ్వి పరిశీలించారు. దొరికిన ఎముకలను ఫోరెన్సిక్ ల్యాబ్? కు పంపించి ఏ కాలం నాటివో పరీక్షించారు. ఈ పరిశోధనల ఆధారంగా ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఒక నివేదికను తయారు చేసింది. ఆ నివేదిక అంత స్పష్టంగా లేక పోయినప్పటికి.. మొఘలులు కాలానికి సుమారు 500 సంవత్సరాల క్రితం నాటివని పేర్కొన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గుట్టలు, ములుగు మండలంలోని కాటారం ప్రాంతంలో కూడా ఇలాంటి రాక్షస గూళ్లే ఉన్నట్లుగా ఆర్కియాలజీ అధికారులు గుర్తించారు.

# ఇలా ఉన్నారేంట్రా :కుక్క మాంసం తింటే మనుషుల్లో విశ్వాసం పెరుగుతుందట..!




**హైదరాబాద్ పెన్ పవర్:**బెంగళూరులో వెలుగు చూసిన ఘటన కుక్క మాంసం ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ప్యూర్ మటన్.. గొర్రె, మేక మాంసం అని చెప్పి రాజస్థాన్ నుంచి తెప్పించి కుక్క మాంసం అమ్ముతున్నారు. అదేదో 10, 20 కేజీలు కాదు.. తనిఖీల్లో ఏకంగా 4 వేల 500 కేజీల కుక్క మాంసం పట్టుబడింది.. ఇంత పెద్ద ఎత్తున కుక్క మాంసం వెలుగులోకి రావటంతో.. బెంగుళూరు మాంస ప్రియులు షాక్ అవుతున్నారు. ఇన్నాళ్లు మేం తిన్నది మేక, గొర్రె మాంసం కాదా.. కుక్క మాంసం తిన్నామా..! అనే డౌట్ కర్ణాటక నగర జనాన్ని వెంటాడుతోంది. ఈ సమయంలో నెటిజన్లు అద్భుతమైన పంచ్ లతో తమ క్రియేటివిటీని బయటపెడుతున్నారు. కుక్క మాంసం ఎందుకు అమ్ముతున్నారు అంటే.. మనుషుల్లో విశ్వాసం రోజు రోజుకు తగ్గిపోతుంది.. అందుకే కుక్క మాంసం తింటే అయినా మనుషుల్లో విశ్వాసం వస్తుందని ఇలా చేశారు..! అంటూ నెటిజన్లు మరో లెవల్లో రెచ్చిపోతున్నారు. బెంగళూరు జనం ఇటీవల ఎక్కువగా మాట్లాడుతున్నారు.. ఎక్కువగా రెచ్చిపోతున్నారు కారణం ఏంటో ఇప్పుడు తెలిసింది.. వాళ్లు తింటుంది కుక్క మాంసం కదా.. అందుకే కుక్కలా తెగ అరుస్తున్నారు అంటూ మరికొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు.

**రుచి ఒకేలా ఉందేమో..!**

మాంసం ఏదైనా ముక్క రుచిగా ఉన్నట్లు ఉంది.. బెంగుళూరు వాసులు చైనీయులతో పోటీ పడుతున్నారు..! అంటూ ఇంకొందరు నెటిజన్లు వ్యంగంగా కామెంట్లు చేస్తున్నారు.

## తీహార్ జైల్లో గొడవ... ఆయుధంతో తోటి ఖైదీలపై దాడి

**శుక్రవారం జైలు నెంబర్ 9లో ఘటన**

**తన వార్డులోని ఇద్దరు ఖైదీలపై పదునైన ఆయుధంతో దాడి చేసిన ఖైదీ**

**ఆసుపత్రిలో చికిత్స అందించి డిశ్చార్జ్**



**హైదరాబాద్ పెన్ పవర్:**తీహార్ జైల్లో ఖైదీల మధ్య గొడవ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఒక ఖైదీ తన వార్డులోనే ఉన్న మరో ఇద్దరు ఖైదీలపై పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు అధికారులు వెల్లడించారు. వారు గాయపడటంతో దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన శుక్రవారం జైలు నెంబర్ 9లో చోటుచేసుకుంది. ఇద్దరు ఖైదీలపై వారి ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తి దాడి చేశాడని, కేసు నమోదు చేసినట్లు అధికారి తెలిపారు.

## బెంగళూరు హొటళ్లలో కుక్క మాంసం వడ్డిస్తున్నారా...?



**హైదరాబాద్ పెన్ పవర్:**బెంగుళూరులోని కొన్ని హొటళ్లకు కుక్క మాంసం సరఫరా అవుతోందన్న ఆరోపణలపై కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. వెంటనే సంబంధిత అధికార వర్గాలను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు బెంగళూరు రైల్వే స్టేషన్ లో భారీ మొత్తంలో మాంసం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ మాంసం నమూనాలను ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. ఆ ప్యాకెట్లలో ఉన్నది కుక్క మాంసమా, కాదా అనేది నిర్ధారించనున్నారు. రాజస్థాన్ నుంచి కుక్క మాంసం తీసుకువచ్చి, బెంగళూరులోని కొన్ని హొటళ్లకు సరఫరా చేస్తున్నారని కొన్ని సంఘాలు నిన్న ఆరోపించాయి. దాంతో కర్ణాటక ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ (ఎఫ్ఎస్ఎస్ఏ) అధికారులు, పోలీసులు బెంగళూరు రైల్వే స్టేషన్ లో తనిఖీలు చేపట్టారు. రాజస్థాన్ నుంచి వచ్చిన ఓ రైలు నుంచి 90 అనుమానాస్పద పార్శిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని తెరిచి చూడగా, జంతు మాంసం ఉన్నట్లు గుర్తించారు. ఆ మాంసం శాంపిళ్లను ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. అది కుక్క మాంసమే అయితే తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు. కాగా, బెంగళూరు హొటళ్లలో మటన్ లో కుక్క మాంసం కలిపి వడ్డిస్తున్నారంటూ హిందుత్వ కార్యకర్త పునీత్ కేరేహళ్లి, ఇతరులు బెంగళూరులోని మెజెస్టిక్ రైల్వే స్టేషన్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. నిరసనలు చేపట్టిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. విధుల్లో ఉన్న పోలీస్ అధికారులను అడ్డుకున్నారంటూ వారిపై అభియోగాలు మోపారు.

# సునీతా కృష్ణన్ ఒక సర్వైవరే కాదు ఒక సేవియర్: మంత్రి సీతక్క

హైదరాబాద్ పెన్ పవర్: ప్రముఖ సంఘసేవకురాలు, ప్రజ్వల సేవా సంస్థ నిర్వాహకురాలు డా. సునీతా కృష్ణన్ రాసిన 'ఐ యామ్ వాట్ ఐ యామ్' (%× ఖఎ ఎష్ఛ్ × ఖఎ%) పుస్తకాన్ని తెలంగాణ మంత్రి సీతక్క ఆవిష్కరించారు. బేగంపేటలోని పార్క్ గ్రీన్ హోటల్‌లో శుక్రవారం జరిగిన పుస్తకావిష్కరణ సభకు మంత్రి సీతక్క, అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పుస్తకావిష్కరణ అనంతరం మంత్రి సీతక్క ప్రసంగించారు. మానవ అక్రమ రవాణాలో చిక్కుకున్న అమ్మాయిలను కాపాడిన సునీతా కృష్ణన్ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయం అని కొనియాడారు. అత్యాచార బాధితులు కుంగిపోకుండా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపడం సునీతా కృష్ణన్ గొప్పతనం అని ప్రశంసించారు.



"సునీతా కృష్ణన్ ఒక సర్వైవరే కాదు ఒక సేవియర్. తన గాయాలను ఉద్యమాలుగా మలచిన సునీతా కృష్ణన్ నాకు కూడా స్ఫూర్తే. దాడులకు వెరవకుండా ఎందరో అమ్మాయిలను హ్యూమన్ ట్రాఫికింగ్ నుంచి కాపాడింది. బలవంతంగా వ్యభిచార కూపంలోకి నెట్టబడిన ఆడపిల్లలను రక్షించి వారికి తిరిగి మంచి జీవితాల్ని ప్రసాదించడం సునీతా కృష్ణన్ గొప్పతనం. అందుకే జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వాలకు సునీతా కృష్ణన్ ఒక రోల్ మోడల్. ఆమె పోరాటాలకు, కృషికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సునీతా కృష్ణన్ పోరాటంలో భాగస్వాములైన అందరికీ ప్రభుత్వం తరపున అభినందనలు" అని అన్నారు.అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ మాట్లాడుతూ... "సునీతా కృష్ణన్ లాంటి వ్యక్తితో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. హ్యూమన్ ట్రాఫికింగ్ బాధితుల కోసం ఆమె చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకం. ఆమెతో కలిసి చేసిన ఈ ప్రయాణం మాకు ఎంతో గర్వంగా ఉంది. మాది ఎన్నో ఏళ్ల స్నేహబంధం. ఆమె జర్నీ, ఆమె పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే. ఎంతో మందికి ఆమె కొత్త జీవితాన్ని ఇచ్చారు. ఈ రోజు ఇలా ఆమె కోసం ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది" అని వివరించారు.

సునీతా కృష్ణన్ మాట్లాడుతూ.. "నా దగ్గర ఒక్క రూపాయి లేనప్పుడు నాకు గ్రీన్ పార్క్ హోటల్ ఎంతో సాయం చేసింది. ఆ సెంటిమెంట్ వల్లే ఈ రోజు ఇక్కడ బుక్‌ను రిలీజ్ చేయాలని అనుకున్నాను. నా బుక్ లాంచింగ్‌కు వచ్చినందుకు మంత్రి సీతక్క గారికి థాంక్స్. ఆమెను ఎప్పటి నుంచో కలవాలని కోరుకున్నాను. ఆమె పోరాట స్ఫూర్తి, పడిన కష్టాలు నాకు తెలుసు. ఆమె మనకు మంత్రి కావడం ఆనందంగా ఉంది.

జెన్నిఫర్‌తో నా బంధం ఇప్పటిది కాదు. నాకు ఎంతో అండగా నిలిచారు. నా ఫ్రెండ్స్, ఫ్యామిలీ ఎంతో మంది ఇచ్చిన సహకారంతోనే ఇక్కడ నిల్చున్నాను. ఈ రోజు ఇక్కడకు వచ్చిన ప్రతీ ఒక్కరితోనూ నాకు ఎంతో అనుబంధం ఉంది.

ఈ బుక్ రాయడానికి రెండు కారణాలున్నాయి. ఒకటి మా నాన్న మరణం. మా నాన్న ఆటో బయోగ్రఫీ రాసుకోవాలని అనుకున్నారు. ఆయన చనిపోవడానికి రెండు నెలల ముందే పబ్లిష్ చేశాం. ఆ రెండు నెలల తరువాత ఆయన కన్నుమూశారు. ఆయన సంతాప దినానికి వచ్చిన ప్రతీ ఒక్కరూ దాన్ని చదివి ఎంతో ప్రభావితులయ్యారు. మా నాన్న ఘనతలను వారు ఎంతగానో పొగిడారు. అది చూశాక నా ఆటో బయోగ్రఫీ కూడా రాసుకోవాలని అనుకున్నాను.

నా మీద సినిమా తీయాలని బాలీవుడ్ వాళ్లు బయోపిక్ రెడీ చేశారు. వాళ్లు నా పర్మిషన్ అడిగారు. కానీ నేను నో చెప్పాను. వాళ్లు యూట్యూబ్, వికీపీడియా, గూగుల్ నుంచి తీసుకున్నారట. నా కథను నేనే రాసుకోవాలని అనుకున్నాను... 13 రోజుల్లోనే ఈ బుక్ రాసేశా. 'బీయింగ్ సర్వైవర్' అని పేరు పెట్టాను. కానీ అందరూ కూడా నువ్వు సర్వైవర్ కాదు.. ఫైటర్ అని అన్నారు. చివరకు 'ఐ యామ్ వాట్ ఐ యామ్' అని పేరు పెట్టాను" అని వెల్లడించారు.

## కొలీగ్స్ ను పట్టించుకోకుంటేనే మంచిది




హైదరాబాద్ పెన్ పవర్:ఏ ఆఫీసు చూసినా.. కంపనీ చూసినా సరే చాలామంది వర్కర్స్? ఉంటారు. అప్పుడు వారితో కలిసి పని చేయాల్సి ఉంటుంది. అక్కడ కొలీగ్స్ తో కబుర్లు చెప్పుకోవడం, టీ బ్రేక్ తీసుకుని బయటికి వెళ్లడం, కలిసి లంచ్ చేయడం వంటివి చాలా సహజం ఒకవేళ ఎవరైనా తోటి ఉద్యోగులతో కలిసి ఉండకపోతే వాళ్లను వింతగా చూస్తారు.. అయితే ఇలా ఎవరితో కలవకుండా. ఉన్నా తప్పుపట్టక్కర్లేదని, కొలీగ్స్ ను పట్టించుకోకుండా ఉంటేనే బాగా పని చేయగలుగుతారని తాజా అధ్యయనం వెల్లడించింది..''సైకాలజిస్ట్ లు జరిపిన అధ్యయనంలో ఈ విషయం తేలింది. పని చేసేటప్పుడు పక్కన ఉండేవాళ్లను పట్టించుకోకుంటేనే మంచిదని ఆ అధ్యయనం తేల్చింది. 'ఎక్కువ పని ఉన్నప్పుడు ఎవరినీ పట్టించుకోకూడదు. కొలీగ్స్ తో మాట్లాడటం వల్ల చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. కొన్నిసార్లు కొలీగ్స్ వల్ల పనికి ఇబ్బంది కలుగుతుంది. తిరిగి పనిమీద ఫోకస్ చేసేందుకు కనీసం ఇరవై అయిదు నిమిషాల టైమ్ పడుతుంది. ఇలా పని చేస్తూ, పక్కవాళ్లతో మాట్లాడుతూ. ఉండటం వల్ల అనవసరంగా టైమ్. ఎనర్జీ రెండూ వేస్ట్ అవుతున్నాయి. దీనివల్ల అలసిపోతారు' అని ఈ స్టడీ వెల్లడించింది. అలాగే పని చేసేటప్పుడు హెడ్? ఫోన్స్ వాడటం మాత్రం మంచిదే అంటున్నారు. పరిశోధకులు. హెడ్? ఫోన్స్ పెట్టుకోవడం వల్ల పక్కవాళ్లు మిమ్మల్ని డిస్టర్బ్ చేయలేరు.

## హ్యాట్సాఫ్ పోలీస్: పోయిన 9 లక్షలను.. వెంటనే వెనక్కి తిరిగి తెచ్చారు..!



హైదరాబాద్ పెన్ పవర్:ఏ ఇటీవల కాలంలో సైబర్ క్రైం నేరాలు బాగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో మరీ ఎక్కువయ్యాయి. సైబర్ నేరగాళ్లు రకరకాల ట్రిక్కులు ఉపయోగించి ప్రజలను మోసం చేస్తున్నారు. ఏమాత్రం నిర్లిప్తంగా ఉన్నా అకౌంట్లు ఖాళీ చేస్తున్నారు. ఇంటర్నెట్ వినియోగం తర్వాత స్మార్ట్ ఫోన్, ల్యాప్ టాప్, కంప్యూటర్లతో ఆన్ లైన్ షాపింగ్, లావాదేవీలు, తదితర రోజువారి పనులన్నీ వ్యక్తి సంబంధించిన విలువైన డేటాతో సాగుతున్నాయి. ఈ క్రమంలో ఆన్ లైన్ మోసాలు బాగా పెరిగాయి. తాజాగా సైబర్ నేరగాళ్లు అధికారులు, పోలీసుల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. అయితే పోలీసులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి, ఆధునిక టెక్నాలజీతో సైబర్ నేరగాళ్ల ఆట కట్టిస్తున్నారు.. ఇందుకు నిదర్శనమే ఈఘటన...హైదరాబాద్?లో సైబర్ నేగాగాళ్ల చేతికి పోగొట్టుకున్న లక్షల రూపాయమలను రికవరీ చేసి బాధితుడి అకౌంట్ కు ట్రాన్స్ ఫర్ చేశారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ సిటీలో సోమాజిగూడ ప్రాంతానికి చెందిన 39 యేళ్ల వ్యక్తికి ముంబైకి చెందిన క్రైం బ్రాంచి అధికారుల మని సైబర్ నేరగాళ్లు స్కైప్ నెట్ వర్క్ ద్వారా ఫోన్ చేశారు. మీ పేరు ముంబై నుంచి తైవాన్ కు నకిలీ పాస్ పోర్ట్స్, డ్రగ్స్ ఫెడెక్స్ కొరియర్ బుక్ చేయబడ్డాయి. ఇది చట్ట రీత్యా నేరం..మీకు శిక్ష తప్పదు అంటూ అతన్ని బెదిరించారు. అంతేకాదు బాధితుడు భయపడటంతో ఈ కేసునుంచి బయటపడాలంటే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధితుడినుంచి మొత్తం రూ. 10 లక్షల 70 వేల రూపాయలు సైబర్ నేరగాళ్ల అకౌంట్లకు ట్రాన్స్ ఫర్ చేయించుకున్నారు. మోస పోయానని తెలుసుకున్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన సైబర్ క్రైం పోలీసులు సైబర్ నేరగాళ్ల ఆట కట్టించారు. ఫ్రాడ్ స్టర్ల అకౌంట్లను ఫ్రీజ్ చేసి.. బాధితుడి డబ్బును రీకవరీ చేశారు. మొత్తం 9 లక్షల 30 వేల రూపాయలను తిరిగి బాధితుడి అకౌంట్ కి ట్రాన్స్ ఫర్ చేయించారు. దీంతో బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు కృతజ్ఞతలు చెప్పాడు. ఆన్ లైన్ లావాదేవీలు, ఇంటర్నెట్ వాడుతున్న వారు.. జాగ్రత్తగా కీలకమైన డేటా, మనీ కి సంబంధించి ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకున్న తర్వాతే వినియోగించాలని కోరుతున్నారు. ఆన్ లైన్ ఫ్రాడ్ స్టర్లు ఉన్నారు బీకేర్ ఫుల్ అంటున్నారు సైబర్ క్రైం పోలీసులు.